జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, బీఆర్ఎస్ శ్రేణులు

తిర్యాణి: కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న జడ్పీటీసీ చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు

కవిత అరెస్ట్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్

- జిల్లాలో నిరసనల వెల్లువ
- నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రధాన రహదారులపై రాస్తారోకో

కుమ్రం భీం ఆసిఫాబాద్, మార్చి 16 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ జిల్లా కేంద్రంతోపాటు మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నల్ల జెండాలను పట్టుకొని ధర్నాలు చేపట్టారు. కాగా, జైనూర్, తిర్యాణి మండల కేంద్రాల్లో రాస్తారోకో చేపట్టారు. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిపై ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నదని ఆరోపించారు. ఈడీ వంటి సంస్థలను తనకు తొత్తులుగా మార్చుకొని బీఆర్ఎస్‌ను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేసిందని ఆరోపించారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేని బీజేపీ ఇలాంటి కుట్రల ద్వారా తెలంగాణ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తోందన్నారు. బీజేపీ-కాంగ్రెస్ కలిసి ఎన్ని ఎత్తుగడలు వేసినా తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొలేరని అన్నారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం రాజకీయ కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేకనే బీజేపీ ఇలాంటి కుట్రలు చేస్తున్నదన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడే లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జైనూర్: ధర్నాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాల

తిర్యాణి, మార్చి 16: మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు నల్ల బ్యాడ్జీలు ధరించి, కండ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముత్యం రాజయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కావాలనే ఎన్నికల ముందు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయించిందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ సర్పంచులు మడావి గోపాల్, కుర్సెంగ బాదిరావు, ఉప సర్పంచ్ తోట లచ్చన్న, బీఆర్ఎస్ నాయకులు సామనపల్లి బ్రహ్మం, అట్టెం సుమన్, పులి వెంకటేశ్ పాల్గొన్నారు.

జైనూర్, మార్చి 16: మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్ (యూ) జడ్పీటీసీ కోవ అరుణ, జైనూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇంతియాజ్ లాల మాట్లాడుతూ, కవిత అరెస్టు అప్రజాస్వామికమని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తిరుమల-విశ్వనాథ్, వైస్ ఎంపీపీ చెల్లి లక్ష్మణ్, మాజీ సర్పంచులు నేస్తం పార్వతి-లక్ష్మణ్, సహకార సంఘం చైర్మన్ కడప హన్ను పటేల్, పెందుర్తి లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనకయ్య యాదవ్, లింగాపూర్ జడ్పీటీసీ లక్యా నాయక్, లింగాపూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆత్రం అనిల్ కుమార్, సిర్పూర్ ఎంపీపీ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాశ్, జామిని మాజీ సర్పంచ్ మిశ్రమ రాహుల్, బీఆర్ఎస్ యువ నాయకుడు సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దౌత్రే, పక్కన ఎస్పీ సురేశ్‌కుమార్, అదనపు కలెక్టర్లు, తదితరులు

పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు

- కలెక్టర్ వెంకటేశ్ దౌత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మార్చి 16: జిల్లాలో లోక్‌సభ ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేస్తామని కలెక్టర్ వెంకటేశ్ దౌత్రే తెలిపారు. జిల్లా కేంద్రంలో శనివారం ఆయన ఎస్పీ సురేశ్ కుమార్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీ కరుణాకర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఎన్నికల నామినేషన్ ప్రక్రియ 25 నుంచి ప్రారంభమవుతుందని, విత్ డ్రా 29 వరకు ఉంటుందన్నారు. మే 13న ఎన్నికలు నిర్వహణ, జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారిగా ఆదిలాబాద్ కలెక్టర్, ఏఆర్వోలుగా అదనపు కలెక్టర్లు వ్యవహరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలో 4,55,437 మంది ఓటర్లు ఉన్నారని, పోలింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అంతర్రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సీ విజిల్ యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకొని, ఎన్నికల్లో జరిగే అవకతవకలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇది 24 గంటలు పనిచేస్తుందని తెలిపారు. ఫిర్యాదు వచ్చిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకునే విధంగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై రిటర్నింగ్ అధికారి తుది నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించినట్లు వివరించారు. ఎస్పీ సురేశ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాకు అదనంగా కేంద్ర బలగాలు 10 కంపెనీలు వచ్చాయని, ప్రస్తుతం కూడా కేంద్ర బలగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు వెంట తీసుకువెళ్తే దానికి సంబంధించిన రసీదు ఉండాలని పేర్కొన్నారు.

ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలి

ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన ఢిల్లీ నుంచి ఇతర ఎన్నికల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమనిబంధనలను వివరించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వెంకటేశ్ దౌత్రే, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఎస్పీ సురేశ్ కుమార్, అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన వివిధ శాఖల అధికారులు

రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవాలి

కేసులను పరిశీలిస్తున్న న్యాయమూర్తి అజయ్ ఉల్లం

సిర్పూర్(టి), మార్చి 16: రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని సిర్పూర్(టి) జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయ్ ఉల్లం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సిర్పూర్(టి) కోర్టు పరిధిలోని సిర్పూర్(టి), కౌటల, చింతలమానేపల్లి, బెజ్జూర్, పెంచికలపేట్, దహెగాం, కాగజ్‌నగర్ మండలాల పరిధిలో మొత్తం 1230 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిశోర్‌కుమార్, న్యాయవాదులు శంకర్ రావు, గణపతి, గంట కళ్యాణ్, అబ్దుల్ మతీన్, ఎస్ఐలు, కక్షిదారులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం

రెబ్బెన, మార్చి 16: బెల్లంపల్లి ఏరియా డీజీఎం (సివిల్)గా విధులు నిర్వహించి కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ అయిన సతీశ్‌బాబుకు శనివారం గోలేటి జీఎం కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సతీశ్‌బాబుకు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. బెల్లంపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, బెల్లంపల్లి ఏరియా ఎస్ వోటూజీఎం మచ్చగిరి నరేందర్, ప్రాజెక్టు ఆఫీసర్ ఉమాకాంత్, ప్రాజెక్టు ఇంజినీర్ వీరన్న, డీజీఎం (ఈఅండ్ఎం) కృష్ణమూర్తి, డీజీఎం(ఎఫ్అండ్ఏ) రామారావు, ఏరియా సర్వే ఆఫీసర్ చంద్రశేఖర్, పీఎం రెడ్డిమల్ల తిరుపతి, సివిల్ ఈఈ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సతీశ్‌బాబును సన్మానిస్తున్న ఏరియా ఉన్నతాధికారులు

రైతులు పశు పోషణపై దృష్టిసారించాలి

దహెగాం, మార్చి 16: రైతులు వ్యవసాయంతో పాటు పశు పోషణపై దృష్టిసారించాలని సింగిల్ విండో వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్ సూచించారు. దహెగాంలో శనివారం ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని ఆయన ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మన్ రాపర్తి ధనుంజయ్ మాట్లాడుతూ, పశుసంపద వ్యవసాయ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ, 459 పశువులకు టీకాలు వేసినట్లు పేర్కొన్నారు. పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కౌటాల, మార్చి 16: మండలంలో నాలుగేళ్లు దాటిన పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు పశు వైద్యాధికారి శ్రీకాంత్ తెలిపారు. సలుగుపల్లిలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువుల పెంపకందారులకు పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. మాజీ ఉపసర్పంచ్ సురేశ్, సిబ్బంది సందీప్, భిక్షపతి, శోభన్ బాబు, ప్రకాశ్, రైతులు పాల్గొన్నారు.

రెబ్బెన, మార్చి 16: నక్కలగూడలో 374 ఆవులు, బర్రెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాదికారి సాగర్ తెలిపారు. సిబ్బంది మాధవరావు, సంపత్, ధర్మయ్య ఉన్నారు.

దహెగాం:ఆవుకు టీకా వేస్తున్న సింగిల్ విండో వైస్ చైర్మన్ ధనుంజయ్

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

ఉచిత శిక్షణ-ఉపాధి

★Solar, 5G, Drone, Hardware లతో పాటు కంప్యూటర్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించబడును. Cont: PMKK, కోటక్ మహీంద్ర బ్యాంక్ ఎదురుగా, మంచిర్యాల. సెల్: 7095780999, 7095906999, 7095807999.
NTK-311116

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

సిర్పూర్: 91827 77671, 91827 77677

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

పెంచికల్‌పేట్: హాల్ టికెట్ నంబర్లు వేస్తున్న సిబ్బంది

పెంచికల్ పేట్, మార్చి 16: జిల్లాలో ఈనెల 18 నుంచి పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్ మాట్లాడుతూ, మండలంలోని ఐదు పాఠశాలల నుంచి 143 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని పేర్కొన్నారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడి, మార్చి 16: మండలంలో ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో మానుకుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్, గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

తిర్యాణి, మార్చి 16: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల నిర్వహణాధికారి వినయ్‌కుమార్ తెలిపారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మాట్లాడుతున్న జడ్పీటీసీ సెడ్మాకి దుర్వతాబాయి

కెరమెరి, మార్చి 16: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జడ్పీటీసీ సెడ్మాకి దుర్వతాబాయి, వైస్ ఎంపీపీ సయ్యద్ అబుల్ కలాం విద్యార్థినులకు సూచించారు. ఝరిమోడీ కేజీబీవీలో శుక్రవారం రాత్రి పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. క్రమశిక్షణను అలవర్చుకొని లక్ష్యసాధన కోసం శ్రమించినప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలమన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, హట్టి పాఠశాల హెచ్ఎం ప్రేందాస్, కేజీబీవీ ప్రత్యేకాధికారి మీనా, మహిళా నాయకురాలు కోవ ఇందిర, మాజీ ఉపసర్పంచ్ ఆత్రం భుజంగ్‌రావ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

ఎదులాపురం, మార్చి 16 : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) రామంతాపూర్‌లో 2024-25విద్యా సంవత్సరానికి లక్కీడ్రా ద్వారా ఎంపికైన విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని అసిస్టెంట్ కలెక్టర్ వికాస్ మహాతో అకాంక్షించారు. శనివారం జిల్లా కేంద్రంలోని అసిస్టెంట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఒకటో తరగతిలో ఎస్సీ విద్యార్థి ప్రవేశానికి లక్కీ డ్రాను డీఎస్సీడీవో భగత్ సునీతాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఒక సీటు కొరకు జిల్లా నుంచి 14 మంది దరఖాస్తులు చేసుకోగా ఒకరిని ఎంపిక చేసి మరో ఇద్దరిని లక్కీ డ్రా ద్వారా వెయింటింగ్‌లో ఉంచారు. అనంతరం లక్కీడ్రాలో ఎంపికైన ఉట్నూర్ మండలం కొత్తగూడ గ్రామనికి చెందిన మాస్టర్ చంద్రగిరి వరణ్‌సాయి, తండ్రి రాజేందర్‌కు ఎంపికపత్రం అందజేశారు.

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

విద్యార్థినికి హాల్‌టికెట్ అందిస్తున్న ఉపాధ్యాయులు

కాగజ్‌నగర్, మార్చి 16: మండలంలోని ఆరెగూడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పర్శ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రాథోడ్ సుభాష్, మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ల రమేశ్ మాట్లాడుతూ, పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు అందించారు. ఉపాధ్యాయులు రవిశంకర్, రాజేశం, రమేశ్, ఫిరాసత్ అలీ, హాష్మీ, నీలిమ, అనిత, శారద, మానస పాల్గొన్నారు.

ఆయుర్వేద వైద్య శిబిరం

మహిళ ను పరీక్షిస్తున్న డాక్టర్ విశ్వనాథ మహర్షి

రెబ్బెన, మార్చి 16: ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు నయమవుతాయని మాతా రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్‌కు చెందిన ఆయుర్వేద వైద్య నిపుణుడు డాక్టర్ విశ్వనాథ మహర్షి పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి టౌన్‌షిప్‌లో గల సీఈఆర్ క్లబ్‌లో శనివారం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కీళ్ల, మోకాళ్ల నొప్పులు, బీపీ, షుగర్, పక్షవాతం, తదితర వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. గోలేటి సీఈఆర్ క్లబ్‌లో ప్రతి నెల 16వ తేదీన ఆయుర్వేద వైద్య శిబిరం ఉంటుందని, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రికార్డు స్థాయిలో ఉత్పత్తి సాధించాలి

నూతన యంత్రాన్ని ప్రారంభిస్తున్న జీఎం రవిప్రసాద్

రెబ్బెన, మార్చి 16: యంత్రాల పని గంటలు మెరుగుపర్చుకొని, ఓసీపీలో రికార్డు స్థాయిలో ఉత్పత్తి, ఉత్పాదకతను సాధించాలని బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్ సూచించారు. బెల్లంపల్లి ఏరియా లోని ఖైర్‌గూడ ఓసీపీలో ఇటీవల కొనుగోలు చేసిన షావెల్, డీజిల్ బోజర్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం రవిప్రసాద్ మాట్లాడుతూ, వేసవిలో ఉద్యోగులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. అనంతరం ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ వోటూ జీఎం మచ్చగిరి నరేందర్, ప్రాజెక్టు ఆఫీసర్ సత్యనారాయణ, ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు బయ్య మొగిలి, పిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజినీర్ వీరన్న, మేనేజర్ ప్రవీణ్‌పాటింగ్, సేఫ్టీ ఆఫీసర్ రాజేశ్వర్‌రావు, డీవైపీఎం వేణు, ఇంజినీర్లు నరేశ్, మహేశ్, బాలయ్య, చుక్కయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వారసంత వేలం

సిర్పూర్(టీ), మార్చి 16: మండల కేంద్రంలోని వారసంతకు ఈ నెల 18న వేలం పాట నిర్వహించనున్నట్లు ఈవో కృష్ణమూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు రూ. 50 వేల ధరావతు చెల్లించాలని సూచించారు.

20న కబడ్డీ పోటీలు

కెరమెరి, మార్చి 16: మండల కేంద్రంలోని నెహ్రూనగర్‌లో శ్రీ వేంకటేశ్వర స్వామి జాతరలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ నాయకులు కోవ దేవ్‌రావ్, దేవేందర్ తెలిపారు. ప్రథమ బహుమతి రూ. 21 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.7,777 ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి, పోటీల్లో పాల్గొనాలని కోరారు.

ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

చింతలమానేపల్లి, మార్చి 16: చింతలమానేపల్లి ఎస్ఐగా నరేశ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మార్చి 16: రాష్ట్ర వ్యాప్తంగా ఎంజేపీ (మహాత్మా జ్యోతిబా పూలే) బీసీ గురుకులాలు, ఎస్సీ, ఎస్టీ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంజేపీ గురుకుల విద్యాసంస్థలు, ఆసిఫాబాద్ కన్వీనర్ ఎస్ వెంకటప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఏప్రిల్ 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు డిగ్రీ విద్యార్థులు వెబ్‌సైట్ tsrdccet.cgg.gov.in, ఇంటర్ విద్యార్థులు వెబ్‌సైట్ mjptbcwreis.gov.inలో చూడాలని పేర్కొన్నారు.

ఎస్పీని కలిసిన సీఐ

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మార్చి 16: జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సురేశ్ కుమార్‌ను సీఐ జగదీష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. ఈ సందర్భంగా సీఐకి శుభాకాంక్షలు తెలిపి, బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.

ఎస్పీ సురేశ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సీఐ జగదీష్

బంబారలో పారిశుధ్య పనులు

చెత్తను ట్రాక్టర్‌లో తరలిస్తున్న పారిశుధ్య కార్మికులు

వాంకిడి, మార్చి 16: మండలంలోని బంబార గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శి రోజ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. మురుగు కాలువలను శుభ్రం చేయించారు. చెత్తను సేకరించి ట్రాక్టర్‌లో డంప్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో కారోబార్ మెస్రం కౌడు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

సిర్పూర్(టీ), మార్చి 16: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో హుడ్కులీ గ్రామానికి చెందిన కిర్మరే తరుణ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని శనివారం ఆరే సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు శంకర్ ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎల్ములే కిశోర్, నర్గేవార్ రాజు, మాజీ వార్డు సభ్యులు ఇఫ్ఖత్, మొర్రాయి తిరుపతి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మార్చి 16: రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు సామల రాజయ్య, జిల్లా కోశాధికారి వనమాల మురళీకృష్ణ, నాయకులు కోమటిపల్లి లింగయ్య, శ్రీకాంత్, శైలేందర్, మోహన్, ఆవిడ ప్రణయ్, యేసయ్య, సునీల్ పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు వరం క్రీడా పాఠశాలలు

ఉట్నూర్, మార్చి16: గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడానికి క్రీడా పాఠశాలలు చాలా ఉపయోగకరంగా ఉన్నాయని ఐటీడీఏ పీవీటీజీ ఏపీవో ఆత్రం భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థా